# PROJET WORK.
# IN.

## Department of Botany.

2019 - 2020

K. Anusha.
II B.S.C [Bio-Technology].
No :- 2

# మా లక్ష్యం పిల్లలకు పాఠమైంది..!

మొక్కలు నాటడం.. ప్రచారం కోసం ఫొటోలు దిగడం. కొన్నాళ్లకు అక్కడ మట్టి తప్ప మొక్క కని పించదు. ఇవన్నీ చూసిన లీలా లక్ష్మారెడ్డి మొక్కల్ని నాటడంతోనే ఆగిపోకుండా వాటిని సంరక్షిస్తూ.. పచ్చని కృతువులో ప్రజల్నీ భాగస్వాములని చేస్తూ ఓ స్వచ్ఛంద సంస్థను స్థాపించారు. ఇప్పుడా సంస్థ గురించి ఐదో తరగతి పిల్లలు సామాన్య శాస్త్రంలో పాఠంగా చదువుకుంటున్నారు.





తామర పురుగులు ఆశించిన మొక్క



వేరు పురుగు



# పరిఢవిల్లుతున్న పచ్చదనం

## ప్రభుత్వ కార్యాలయాల్లో ఆహ్లాదకర వాతావరణం



కోర్టు వీధిలో పచ్చని చెట్లు



తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో 140 ఏళ్ల నాటి రావిచెట్టు

**తిరువూరు, న్యూస్‌టుడే:** తిరువూరు ఎంపీడీవో, ఐకేపీ, విద్యాశాఖ, వ్యవసాయశాఖ, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, న్యాయస్థానాలు, సబ్‌జైలు, తహసీల్దార్, ఉపఖజానా కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్.. ఇవన్నీ ప్రజల సౌకర్యార్థం అన్నట్లు చతురస్రాకారంలో ఒకే చోట కొలువై ఉన్నాయి. ఇక్కడ దశాబ్దాల క్రితం నాటిన మొక్కలు ప్రస్తుతం ఏపుగా ఎదిగి మహావృక్షాలయ్యాయి. కార్యాలయాల ఆవరణాలతో పాటు, రహదారికి ఇరువైపులా ఉన్న పచ్చని చెట్లతో ఇక్కడ పచ్చదనం పరిడవిల్లుతోంది. తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలోని 140 ఏళ్ల నాటి రావిచెట్టు వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే వారికి సేదతీరేందుకు ఆశ్రయం కల్పిస్తోంది. మిగిలిన కార్యాలయాల్లోని పచ్చచెట్లు సైతం ప్రజలను ఎండవేడిమి నుంచి రక్షణ కల్పిస్తున్నాయి. ఆయా పనుల నిమిత్తం వచ్చే వారు పచ్చని చెట్ల నీడన కొద్దిసేపు విశ్రమిస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో చల్లని గాలి వీస్తుండటంతో ఇక్కడ ఆహ్లాదరకమైన వాతావరణం నెలకుంటోంది. గత కొద్దిరోజులుగా భానుడి



తిరువూరు ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఏపుగా ఎదిగిన చెట్లు

ప్రతాపాన్ని చవిచూస్తున్న పట్టణ ప్రజలు సైతం కరెంట్ కోత విధించగానే ఇక్కడి చెట్ల కిందకు చేరుతున్నారు. రెండేళ్ల క్రితం లయన్స్‌క్లబ్, వసుధ సేవా సంస్థ ఆధ్వర్యంలో నాటిన మొక్కలు సైతం ప్రస్తుతం ఏపుగా ఎదిగి పర్యావరణ సమతుల్యాన్ని, వాతావరణ కాలుష్యాన్ని కొంత వరకు అధిగమించేలా చేస్తున్నాయి. నగర పంచాయతీ ఆధ్వర్యంలో ఇటీవల మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి, జన్మభూమి మాఊరు గ్రామసభలతో వాయిదా వేశారు. దీంతో నాటేందుకు తెచ్చిన మొక్కలు కార్యాలయంలో మూలుగుతున్నాయి. వాతావరణ కాలుష్యం నేపథ్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని స్వచ్ఛందసేవా సంస్థలు సన్నాహాలు చేస్తున్నాయి.





# పచ్చందనాల కళాశాల

దశాబ్దం కిందట ఒక్క మొక్క కూడా లేని ప్రాంతం నేడు ఎటు చూసినా పచ్చదనంతో నిండిపోయి.. అందంగా.. ఆహ్లాదకరమైన వాతావరణంతో కళకళలాడుతోంది. ఈ మనోహర దృశ్యాలు కంచికచర్ల దేవినేని వెంకటరమణ మిక్ ఇంజినీరింగ్ కళాశాలలో కనిపిస్తున్నాయి. కళాశాల యాజమాన్యం కడియం నర్సరీ నుంచి ప్రత్యేకంగా మొక్కలను తెప్పించి నాటారు. ప్రతి ఏటా ఒక కార్యక్రమంగా చేపట్టారు. వాటి సంరక్షణకు శ్రీకారం చుట్టారు. అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా తమ వంతుగా కృషి చేస్తున్నామంటున్నారు. దీంతో ఇప్పుడు కళాశాలలో ఎటు చూసినా పచ్చని వాతావరణం కనిపిస్తోంది కనువిందు చేస్తోంది.

- న్యూస్‌టుడే, కంచికచర్ల





అన్ని
అంటారు.

...వుల
బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణం చేశారు.







1. ట్యాంక్‌లో పేడ కలుపుతున...
2. స్లర్రీ వినియో...





పిచ్చిమొక్కలు తొలగిస్తున్న న్యాయమూర్తులు, సిబ్బంది

# జిల్లా కోర్టులో స్వచ్ఛ భారత్

...కటుడే: జిల్లా కోర్టు ఆవరణలోని సీని
...గ్రహించారు.

అనగనగా ఒక ఊరు..
ఒకప్పుడు 2000 మంది ఉండే
వారు.. ఇప్పుడు ఉన్నది ఎందరో
తెలుసా? కేవలం నలుగురు!
ఆ ఊరుని ఏమంటారో తెలుసా?
దెయ్యాల పట్టణం!



# జనం లేని దెయ్యాల పట్టణం!

ఆ పట్టణం ఇలా నిర్మానుష్యంగా అయిపోడానికి కారణమేంటో తెలుసా? 'దెయ్యాలు' అనుకుంటున్నారా? కాదు! ఆ పట్టణం కింద భూగర్భంలో400 ఎకరాల వరకూ వ్యాపించి ఉన్న బొగ్గు గనులే. బొగ్గు గనులుంటే కార్మికులతో ఇంకా సందడిగా ఉండాలి కానీ మరి ఇదేమిటి? ఏమిటంటే, ఆ బొగ్గు గనులు అంటుకున్నాయి మరి!

ఇప్పుడా గనుల దగ్గర పరిస్థితి ఏమిటో తెలుసా? మెర్క్యురీ గ్రహం కన్నా ఎక్కువగా ఉండే ఉష్ణోగ్రత. శనిగ్రహం మీద కన్నా విషపూరితమైన వాతావరణం. భూమి కింద బొగ్గు గనులు దాదాపు 1000 డిగ్రీల సెంటిగ్రేడ్ కన్నా ఎక్కువ ఉష్ణోగ్రతతో మండిపోతుంటాయి. ఆ వేడి భూమి నెర్రల్లోంచి పైకి ఎగదన్నుతూ ఉంటుంది. దట్టమైన పొగలు అలుముకుంటూ ఉంటాయి. ఉన్నట్టుండి భూమి కుంగిపోతూ ఉంటుంది. అందుకనే మొత్తం పట్టణం ఖాళీ అయిపోయిందన్నమాట.

నిజానికి బొగ్గు గనుల వల్లనే సెంట్రాలియా ఏర్పడింది. 1854లో గనుల ఇంజినీరు నివాసంతో మొదలై 1866 కల్లా పట్టణంగా మారింది. అలాంటిది 1962లో



భూగర్భ గనులు ప్రమాదవశాత్తూ రాజుకున్నాయి. అవి ఇప్పటికీ ఆరకుండా మండుతూనే ఉన్నాయి. ఇవి ఇంకో 250 ఏళ్ల వరకూ కూడా మండుతూనే ఉంటాయని

✓ ప్రపంచంలో అతి తక్కువ జనాభా ఉండే

# జనం లేని దెయ్యాల పట్టణం!

అనగనగా ఒక ఊరు.. ఒకప్పుడు 2000 మంది ఉండే వారు.. ఇప్పుడు ఉన్నది ఎందరో తెలుసా? కేవలం నలుగురు! ఆ ఊరుని ఏమంటారో తెలుసా? దెయ్యాల పట్టణం!



ఆ పట్టణం ఇలా నిర్మానుష్యంగా అయిపోడానికి కారణమేంటో తెలుసా? 'దెయ్యాలు' అనుకుంటు న్నారా? కాదు! ఆ పట్టణం కింద భూగర్భంలో400 ఎకరాల వరకూ వ్యాపించి ఉన్న బొగ్గు గనులే. బొగ్గు గనులుంటే కార్మికులతో ఇంకా సందడిగా ఉండాలి కానీ మరి ఇదేమిటి? ఏమిటంటే, ఆ బొగ్గు గనులు అంటుకున్నాయి మరి!

ఇప్పుడా గనుల దగ్గర పరిస్థితి ఏమిటో తెలుసా? మెర్క్యురీ గ్రహం కన్నా ఎక్కువగా ఉండే ఉష్ణోగ్రత. శనిగ్రహం మీద కన్నా విషపూరితమైన వాతావరణం. భూమి కింద బొగ్గు గనులు దాదాపు 1000 డిగ్రీల సెంటిగ్రేడ్ కన్నా ఎక్కువ ఉష్ణోగ్రతతో మండిపోతుం టాయి. ఆ వేడి భూమి నెర్రల్లోంచి పైకి ఎగదన్నుతూ ఉంటుంది. దట్టమైన పొగలు అలుముకుంటూ ఉంటాయి. ఉన్నట్టుండి భూమి కుంగిపోతూ ఉంటుంది. అందుకనే మొత్తం పట్టణం ఖాళీ అయి పోయిందన్నమాట.

నిజానికి బొగ్గు గనుల వల్లనే సెంట్రాలియా ఏర్ప డింది. 1854లో గనుల ఇంజినీరు నివాసంతో మొదలై 1866 కల్లా పట్టణంగా మారింది. అలాంటిది 1962లో భూగర్భ గనులు ప్రమాదవ శాత్తూ రాజుకున్నాయి. అవి ఇప్పటికీ ఆరకుండా మండు తూనే ఉన్నాయి. ఇవి ఇంకో 250 ఏళ్ల వరకూ కూడా మండుతూనే ఉంటాయని



ప్రపంచంలో అతి తక్కువ జనాభా ఉండే

H. Sravanthi
BSc Bio[illegible]
NO-13
2019-2020

## • ఒకే గుత్తికి 23 నారింజలు



సాధారణంగా నారింజచెట్టుకు ఒక గుత్తుకు నాలుగు నుంచి ఆరు కాయలు ఉండటం సహజం. ఇయితే గుంటూరు జిల్లా నరసరావుపేటలోని నవోదయనగర్‌లో నివాసం ఉం టున్న కేసరి కోటిరెడ్డి ఇంటి పెరటిలో పదేళ్ల క్రితం వేసిన నారింజచెట్టుకు గుత్తికి 23 కాయలు వచ్చాయి. చెట్టుకు ఉన్న మిగతా గుత్తుల్లో ఆరు నుంచి పది కాయలవరకు ఉన్నాయి. ఏడాది మొత్తం చెట్టు కాయలు కాస్తూనే ఉంటుందని చెప్పారు. పదేళ్ళక్రితం కడియం నర్సరీ నుంచి తెచ్చి దీనిని నాటానని, నాలుగేళ్లనుంచి కాపునిస్తోందని కోటిరెడ్డి పేర్కొన్నారు.

## భారీ బూడిద గుమ్మడి



పెనుగంచిప్రోలు: గ్రామంలోని ఓ ఇంటి పెరడులో భారీసైజులో బూడిదగుమ్మడికాయలు కాశాయి. సహజంగా బూడిదగుమ్మడి 10 కిలోలు మాత్రమే బరువు ఉంటుందని, తన ఇంటి పెరడులో కాసినవి 20 కిలోల పైగా బరువు ఉన్నట్లు ఇంటి యజమానురాలు సూరంపల్లి వనజ తెలిపారు. తమ పక్కింటి వారు విజయవాడ నుంచి గుమ్మడి కాయ తేగా విత్తనాలు సేకరించి నాటానని పేర్కొన్నారు. ఇప్పటికే చాలా కాయలు చుట్టు పక్కల వారికి ఇచ్చానని, ఎటువంటి ఎరువులు వేయకుండానే కాయలు పెద్దవయితున్నట్లు వివరించారు.


## 15 అడుగుల జొన్న మొక్క.. 3 అడుగుల అరటి చెట్టుకే గెల

సాధారణంగా పచ్చజొన్న మొక్క ఐదారడుగులకు మించి పెరగదు. స్థానిక సబ్‌జైలు ప్రాంగణంలో ఉన్న మొక్క ఏకంగా 15 అడుగులకు పైగా ఎత్తు పెరిగింది. అక్కడే ఉన్న మరో జొన్న మొక్క కూడా ఇదే తరహాలో ఎత్తు పెరిగింది. సబ్‌జైలు ప్రాంగణం లోనే ఉన్న మూడడుగుల అరటి చెట్టు గెలవేసి ఆశ్చర్యం కలిగిస్తోంది.

- అవనిగడ్డ







## పొట్ల కాదిది బీరకాయ

ఈ చిత్రంలో కనిపిస్తున్నవి పొట్లకాయలు కాదు. బీరకాయలే. సాధారణంగా బీరకాయలు అడుగు పొడవు వరకూ పెరుగుతాయి. అయితే గుడ్లవ ల్లేరు మండలం. చింతలగుంట ఉప సర్పంచి పల్లెం దత్తేశ్వరరావు పెరటిలోని బీరపాదుకు పొట్లకాయల్లా పొడవుగా కాయలు కాస్తున్నాయి. ఒక్కొక్క కాయ  మూడు అడుగులకు పైగా పెరుగుతోంది. నెలన్నర క్రితం హైదరాబాదు నుంచి విత్తనాలను తీసుకొచ్చి నాటానని దత్తేశ్వరరావు చెప్పారు. ఈ బీరకాయలను స్థానికులు ఆసక్తిగా చూపుతున్నారు.

- చింతలగుంట (గుడ్లవల్లేరు)



## అబ్బురపరుస్తున్న ద్రాక్ష

హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోనే కాసే ద్రాక్షకాయలు నల్లరేగడినేలలో కూడా కాయ దంతో పలువురు ఆశ్చర్యానికి గురవుతున్నారు. పామర్రులోని బాపూజీ పేట 20వ వార్డుకు చెందిన మాదుగుల వెంకట్రామయ్య ఇంటి పెరట్లోని ద్రాక్షతీగ గుత్తులుగా కాయలు కాస్తోంది. గత ఏడాది ఆయన విజయవాడ నుంచి తీసుకొచ్చి ద్రాక్ష విత్తనం నాటగా, ఆరు నెలలకే ద్రాక్ష పాదు ఎగబాకి గుత్తులు గుత్తులుగా కాసింది. ఆరు నెలలకోసారి కాపు కాస్తోందని వెంకట్రామయ్య చెప్పారు.

- పామర్రు

# PROJECT WORK

# DEPARTMENT

# OF

# BOTANY

K. Sri vasavi latha.

II B.sc (Bio-tech)

NO :- 11




తమ ఇంటిపైన చక్కని కిచెన్ గార్డెన్‌లో శైలజారావు



## ఇంటి పంట

జీవవైవిధ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. అనేక రకాల ఆకుకూరలతోపాటు మునగ మొక్కలను ఆకు కోసం కుండీల్లో సాగు చేస్తున్నారు. సొర, బీర, కాకర, పొట్ల పాదులున్నాయి. మామూలు కరివేపాకుతో పాటు తైవాన్ కరివేపాకు, ఉంది. 20 కుండీలు, 10 గ్రోబాగ్స్‌లో వివిధ రకాల ఫ్రూట్, ఏడాది పొడవునా కాయలు కాచే బారామసి మామిడి మొక్క కుండీల్లో పెరుగుతున్నాయి. చైనీస్ ఎయిర్ పొటాటో, కాఫీ, చికోరీ, పొట్టి పొద్దుతిరుగుడు, ఇన్సులిన్ ప్లాంట్, సంపంగి, చామంతి, మల్లి మొక్కలున్నాయి.

**హైబ్రిడ్ విత్తనాలతోనూ మంచి దిగుబడి!**

అమెరికన్ బంతి, మొక్కజొన్న, పిచ్చుక పొట్ల, కుండసొర వంటి హైబ్రిడ్స్ కూడా తమ గార్డెన్‌లో చక్కని దిగుబడినిచ్చా



## అబ్బురపరుస్తున్న ద్రాక్ష

హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోనే కాసే ద్రాక్షకాయలు నల్లరేగడినేలలో కూడా కాయడంతో పలువురు ఆశ్చర్యానికి గురవుతున్నారు. పామర్రులోని బాపూజీ పేట 20వ వార్డుకు చెందిన మాదుగుల వెంకట్రామయ్య ఇంటి పెరట్లోని ద్రాక్షతీగ గుత్తులుగా కాయలు కాస్తోంది. గత ఏడాది ఆయన విజయవాడ నుంచి తీసుకొచ్చి ద్రాక్ష విత్తనం నాటగా, ఆరు నెలలకే ద్రాక్ష పాదు ఎగబాకి గుత్తులు గుత్తులుగా కాసింది. ఆరు నెలలకోసారి కాపు కాస్తోందని వెంకట్రామయ్య చెప్పారు. - పామర్రు

# పచ్చని పెరటి తోట!

- స్ఫూర్తిదాయకంగా విశ్రాంత ఉపాధ్యాయుడి కుటుంబం ఇంటిపంటల సాగు
- ఎర పంటల సాగుతో చీడపీడలు దూరం




**ఇంటి పంట**



పెరటి తోటలో కుటుంబ సభ్యులతో జయశంకర్

రసాయనిక అవశేషాల్లేని స్వచ్ఛమైన ఆహారం కోసం జరిగే ఒక ప్రయత్నం కచ్చితంగా మరెందరిలోనో స్ఫూర్తిని రగిలిస్తుంది. గుంటూరులోని సంపత్‌నగర్‌కు చెందిన బసవరాజు జయశంకర్(60) పెరటి తోట ఇందుకు సజీవ నిదర్శనమైంది. తన ఇంటి వెనుక 7 సెంట్ల స్థలంలో ఈ ఏడాది జూన్ నుంచి జీవామృతం, ఘనజీవామృతం వాడుతూ ఆరోగ్యదాయకంగా ఆకుకూరలు, కూరగాయలు పండిస్తున్నారు. విశ్రాంత ఉపాధ్యాయుడు, నంది అవార్డు గ్రహీత అయిన నాటక కళాకారుడు అయిన జయశంకర్(98857 90942) విశ్రాంత వ్యవసాయ విస్తరణాధికారి ఎస్ఎస్ఎన్ మూర్తి తోడ్పాటుతో పెరటి తోట సాగును ప్రారంభించారు. మట్టి తోలించి ఎత్తు మడులు చేశారు. తోటకూర, పాలకూర, గోంగూర, మెంతికూర, వంగ, బెండ, బీర, కాకర, సొర, పొట్ల, మునగ, సోయాచిక్కుళ్లు సాగు చేస్తున్నారు. పెరటి తోట చుట్టూ జొన్న, సజ్జ, ఆముదం, పత్తి మొక్కలు వేసి పంటలకు చీడపీడల బెడద రాకుండా కాపాడుకుంటున్నారు. గత కొద్ది నెలలుగా టమాటా తప్ప మార్కెట్‌కెళ్లి కూరగాయలు, ఆకుకూరలు కొనాల్సిన అవసరం రాలేదన్నారాయన. ఆకుకూరలు, కూరగాయలను ఇతరులకూ పంచిపెడుతున్నామన్నారు. దగ్గర్లోని ఆలయం వద్ద నుంచి తెచ్చిన ఆవు పేడ, మూత్రంతో జీవామృతం, ఘనజీవామృతం తయారు చేసుకొని వాడుతున్నామన్నారు. ఇతర ఎరువులు, పురుగు మందులు వాడకుండా స్వచ్ఛంగా పండిస్తున్నందున రుచికరమైన కూరగాయలు అందివస్తున్నాయన్నారు. రోజూ పది మందైనా తమ పెరటి తోటను చూసి, వివరాలు తెలుసుకొని వెళ్తున్నారని, వారిలో కొందరు ఇంటిపంటల సాగు ప్రారంభిస్తున్నారని జయశంకర్ తెలిపారు. పెరటి తోటను సందర్శించి ముగ్ధులైన జిల్లా ఉద్యాన శాఖ అధికారులు విత్తనాల ప్యాకెట్లను 90% రాయితీపై అందించారు. దీంతో ఇరుగు పొరుగు వారు సైతం ఇంటిపంటల సాగును ప్రారంభించడం విశేషం.



పెరటి తోటలో బెండమొక్కలు



జయశంకర్ పెరటి తోటలో నవనవలాడుతున్న బీరకాయలు

# • ఒకే గుత్తికి 23 నారింజలు



సాధారణంగా నారింజచెట్టుకు ఒక గుత్తుకు నాలుగు నుంచి ఆరు కాయలు ఉండటం సహజం. ఇయితే గుంటూరు జిల్లా నరసరావుపేటలోని నవోదయనగ ర్‌లో నివాసం ఉం టున్న కేసరి కోటిరెడ్డి ఇంటి పెరటిలో పదేళ్ల క్రితం వేసిన నారింజచెట్టుకు గుత్తికి 23 కాయలు వచ్చాయి. చెట్టుకు ఉన్న మిగతా గుత్తుల్లో ఆరు నుంచి పది కాయలవరకు ఉన్నాయి. ఏడాది మొత్తం చెట్టు కాయలు కాస్తూనే ఉంటుందని చెప్పారు. పదేళ్ళక్రితం కడియం నర్సరీ నుంచి తెచ్చి దీనిని నాటానని, నాలుగేళ్లనుంచి కాపునిస్తోందని కోటిరెడ్డి పేర్కొన్నారు.

– నరసరావుపేట

# శివపూజకు చిగురించిన
# సిరిసిరి పువ్వా..





ద్మంలా విచ్చుకున్న పూ రేకుల నడుమ లింగాకృతి.. దానిపై
ాగుపాము ఆకారంలో కనిపించే నాగమల్లి పుష్పాలు ఎంతో
చిత్రమైనవి. పద్మంలోని పాణుమట్టంలో కొలువుదీరిన శివ
ంగాకృతిపై వేలాది తలకాయలు ఉన్న నాగరాజు గొడుగు
స్తున్నట్టుగా ఈ పుష్పాలు ఉంటాయి. నాగమల్లి.. సహస్ర
శిపుష్పం.. నాగలింగ పుష్పం.. ఇలా పేరు ఏదైనా ఇవి పరమే
్వరుడికి అత్యంత ప్రీతిపాత్రం. ఆ చెట్టు మొదలుకు మాత్రమే
ుష్పాలు, కాయలు కాస్తాయి. కార్తీకమాసంలో ఈ పూలతో
హాదేవుని పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని భక్తుల
ాసం. నందిగామ మండలం కంచల గ్రామంలోని ఓ
వసాయ భూమిలో ఉన్న నాగమల్లి చెట్టు ఒకేసారి విరగ
ాసి స్థానికులను ఆశ్చర్య పరుస్తున్నాయి.

- కంచల (నందిగామ రూరల్)

# PROJECT WORK.

## Botany

P. Sheeba Rani
II B.S.c [Bio-Technology]
NO :- 9

# ఎండల్లో పూల వెన్నెల



మండు టెండల్లో పూలు పూసే మొక్కల సంఖ్య తక్కువే. అందులోనూ అవి విభిన్న రంగుల్లో లభించడమంటే మరీ ప్రత్యేకం. ఈ రెండు లక్షణాల కలబోతతో కనువిందుగా పూలు పూసే మొక్కలు ఏవంటే యూఫోర్బియా మిలీ కచ్చితంగా గుర్తుకు రావాల్సిందే. ఇది థాయిలాండ్, ఫిలిప్పైన్స్, ఇండోనేషియాతో పాటూ మనదేశంలో కూడా విరివిగా పెంచుతోన్న మొక్క. కుండీల్లో పెంచుకోవడానికి ఎంతో అనువైనది. ల్యాండ్‌స్కేపింగ్‌లో ఎక్కువగా వాడతారు. నాలుగు డిగ్రీల చలి నుంచి 40 డిగ్రీలు దాటిన ఎండ వరకూ అన్ని వాతావరణ పరిస్థితుల్లోనూ యూఫోర్బియా మిలీ ఎంచక్కా పెరుగుతుంది. ముఖ్యంగా మన వాతావరణంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎదుగుతుంది.

## వర్ణ వైవిధ్యం ఉంది...



మొదట్లో యూఫోర్బియా మిలీ మొక్కలు కాషాయం, ఎరుపు రంగుల్లో మాత్రమే లభించేవి. కానీ థాయిలాండ్‌లో జరిగిన పరిశోధనల అనంతరం ప్రపంచ వ్యాప్తంగా రెండు వందల రకాలకు పైగా రంగుల్లో ఇవి లభిస్తున్నాయి. ఒక రేక, రెండు రేకలూ, ముద్దరకాల్లో ఇవి లభిస్తాయి. ఎంచుకునే మొక్కను బట్టి ఈ పూలు చిన్నగా, పెద్దగా వివిధ పరిమాణాల్లో ఉంటాయి. చూడటానికి కాక్టస్ తరహాలో ఉండే ఈ మొక్కలకు కాండం చుట్టూ లావు ముళ్లు ఉండి, కాండం కలబంద తరహాలో జిగురుతో నిండి ఉంటుంది. అందుకే ఎండాకాలంలో రెండు మూడు రోజుల పాటు నీళ్లు పోయకపోయినా నిలదొక్కుకోగలుగుతాయి.. రోడ్డు పక్కన వీటిని పెంచినా జంతువులు తింటాయన్న భయం అవసరం లేదు. మొక్క చూడ్డానికి కాస్త రఫ్‌గా కనిపించినా, ముదురు రంగుల్లో ఉండే పూలు ఇట్టే ఆకర్షిస్తాయి. వీటిని పెంచడానికి ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాల్సిన పని లేదు. కానీ తగిన మోతాదులో ఎరువులు వాడినప్పుడు ఆరోగ్యంగా ఎదుగుతాయి. పూలు ఎక్కువగా పూస్తాయి. 20:20:20 నిష్పత్తిలో ఎన్‌పీకే మిశ్రమం, పద్నాలుగు ఎరువులతో కూడిన మైక్రో న్యూట్రియంట్ (ఇవి ఎరువుల షాపుల్లో లభిస్తాయి)ను వీటికి వేస్తే మంచిది.



## ఏ మట్టిలోనైనా పెరుగుతాయి...

యూఫోర్బియా మిలీ రేగడి, ఎర్ర, ఇసుక వంటి అన్ని రకాల నేలల్లో చక్కగా పెరుగుతుంది. అయితే ఆ మట్టి నుంచి మొక్కకు కావలసినంత తేమ అందుతుందో లేదో గమనించుకోవాలి. అలానే కుండీల్లో నాటాలనుకుంటే మట్టి, కోకోపీట్ కలిసి ఉంటే మంచిది. నేలలో పాతితే ఇది ఐదు అడుగుల వరకూ ఎదుగుతుంది. కుండీల్లో పెంచేప్పుడు మూడు అడుగుల వరకూ ఉండేట్లుగా ఎప్పటికప్పుడు ప్రూనింగ్ చేసుకుంటే బాగా పెరుగుతుంది. మొక్కకాండం జిగురుగా ఉండటం వల్ల చీడపీడలు పట్టే అవకాశం తక్కువ. ఎప్పుడయినా అలాంటి సమస్య ఎదురవుతుంది అనిపిస్తే వేపనూనె చల్లితే సరిపోతుంది. ఈ యూఫోర్బియా మిలీ సాధారణ రకాలు ఇరవై నుంచి వంద రూపాయల ధరలో లభిస్తాయి. హైబ్రిడ్ రకాలు రెండు వందల రూపాయల వరకూ ఉంటాయి. ఈ మొక్కకు సంబంధించి కచ్చితంగా పాటించాల్సిన జాగ్రత్త ఒకటి ఉంది. ఈ మొక్క నుంచి కారే పాలలాంటి ద్రవం చర్మం, కళ్లల్లో పడితే అలర్జీ వచ్చే అవకాశం ఉంది. అందుకే ప్రూనింగ్ చేసేప్పుడు తప్పనిసరిగా గ్లవుజులూ, కళ్లజోడు ధరించాలి.





**- మాధవీరావ్,** గ్రీన్‌ప్లానెట్ ప్లాంట్ బొటీక్

www. plantboutique.in



సముద్రతీరాన సరివి చెట్ల సోయగాలు



చినగొల్లపాలెం తీరంలో కొబ్బరిచెట్ల అందాలు



మొక్కలను తిలకిస్తున్న మొక్కలు ప్రియులు



ద్రాక్ష



గులాబీ
















# ముంగిట్లో తామర పెంచండిలా!


**ధ్యానానికీ, పవిత్రతకూ తామర పూలని శుభసూచకంగా భావిస్తారు. అలాంటి పువ్వుల్ని ఇంటి ముంగిటే పెంచుకోవచ్చు. అదెలాగో చూడండి..**

సిరి సంపదలిచ్చే లక్ష్మీ అమ్మవారు తామర పువ్వులోనే కొలువై ఉంటుందని మన పురాణాలు చెబుతున్నాయి. అటువంటి ప్రత్యేకమైన పూలను ముంగిట్లోనే పెంచుకోవాలనుకుంటే.. లోతైన తొట్టెలను ఎంచుకోవాలి. ఎండ బాగా పడే ప్రాంతంలో ఇవి చక్కగా పెరుగుతాయి. ఇవి దుంప జాతి మొక్కల తరహాలో నేలకు సమాంతరంగా పెరుగుతూ, కొన్ని నెలలకు తల్లి మొక్క నుంచి విడిపోయి ప్రత్యేకమైన మొక్కల్లా ఎదుగుతాయి. విత్తనాల ద్వారా పెంచుకోవాలంటే నర్సరీల్లో ఆ విత్తనాలు దొరుకుతాయి. వాటికి ఒక చివర మొన తేలి ఉంటుంది. ఆ మొనని నునుపుగా చేసి విరిగిపోకుండా లోతైన తొట్టెల్లో నాటుకోవాలి. అలా విత్తనాలను నాటుకోవడానికి ముందు ఆ కుండీలను మట్టితో ప్రత్యేక పద్ధతుల్లో సంసిద్ధం చేసుకోవాలి.

అదెలా అంటే ఏ తొట్టెలో పెంచుకోవాలనుకొంటున్నామో ఆ తొట్టెకు నీళ్లు పోయే మార్గాన్ని మూసేయాలి. లేదంటే రంధ్రాలు లేని కుండీలను తీసుకోవాలి. అందులో రెండు భాగాల బంకమన్ను, ఓ భాగం పశువుల ఎరువు లేదా ఆవుపేడ అయితే మంచిది. ఇవి కాకుండా మరో భాగం ఇసుక తీసుకోవాలి. వర్మీకంపోస్టని కూడా కొద్దిగా కలుపుకోవచ్చు. ఈ మిశ్రమాన్ని మూడు అడుగుల లోతు ఉండే కుండీల్లో వేసుకోవాలి. ఆ కుండీని ఎండ బాగా వచ్చే ప్రాంతంలో ఉంచి ఆపై విత్తనాలు నాటాలి. అదే దుంపను నాటాలనుకొంటే మూడు అంగుళాల లోతులో నాటాలి. విత్తనమైతే పైపైనే నాటుకోవాలి. మూడు అడుగుల తొట్టిలో ఒకటిన్నర అడుగు పైకి ఆకులు పెరిగేంత వరకూ చూసి అప్పుడు నీటితో నింపాలి. ఇప్పుడు ఆ నీటిలో గప్పీ రకం చేపలను వదిలేయాలి. ఈ చేపలు ఎందుకంటే నిల్వ నీటితో వచ్చే దోమలను అవి తినేస్తాయి. విత్తనాలు నాటితే ఏడాది వరకూ పూలు పూయవు. దుంప నాటితే నాలుగు నెలల్లో పూతకొస్తాయి. ప్రతి మూడు నెలలకోసారి మట్టి మార్చాలి. వర్షాకాలం మొదలయ్యాక మట్టి మార్చడం తప్పనిసరి. తొట్టిలో నాచూ, నత్తలు పెరగకుండా చూసుకోవాలి. తామరలు ఎరుపూ, గులాబీ, తెలుపూ, పసుపూ రంగుల్లో లభిస్తాయి. ఈ మొక్కలు మూడు నుంచి ఆరొందల రూపాయల్లో ఉంటాయి. విత్తనాలైతే పాతిక రూపాయల్లో లభిస్తాయి.

– మాధవీరావ్
గ్రీన్ ప్లానెట్ ప్లాంట్ బొటిక్





## హాయ్! బుజ్జీ!!

ఒకే దగ్గర బోలెడు జలపాతాలు...
వాటి కిందే అందమైన సరస్సులు...
సహజసిద్ధంగా ఏర్పడ్డ ఆనకట్టలు... ఇంతకీ ఎక్కడ?



# సరస్సు కింద సరస్సు... పదహారు సరస్సులు!

అందంగా దూకే జలపాతాలు. వాటి కింద సరస్సులు. అలా ఒకటి కాదు రెండు కాదు... పదహారు సరస్సులు ఏర్పడ్డాయి. కళ్లను కట్టిపడేసే ఆ ప్రకృతి దృశ్యాన్ని చూడాలంటే క్రొయేషియాకు వెళ్లాల్సిందే.

- ఈ సరస్సులన్నీ ఒక జాతీయ పార్కులో ఉన్నాయి. 'ప్లిట్ వైస్ లేక్స్ నేషనల్ పార్కు'గా పిలిచే ఇది చాలా పురాతనమైన, అతి పెద్ద సహజసిద్ధ పార్కు. అందుకే ప్రపంచంలోని అందమైన ప్రాంతాల్లో ఒకటిగా పేరు తెచ్చుకుంది. యునెస్కో గుర్తింపు కూడా దక్కింది.
- వేలాది ఎకరాల విస్తీర్ణంలో ఉండే ఈ పార్కులో ప్రత్యేక ఆకర్షణ సరస్సులే. రెండు చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఒకదాని తర్వాత ఒకటి 16 సరస్సులు వరుసగా ఉంటాయి. ఇవి మాలే కపేలా, ప్లెజెసివికా అనే పర్వతాల నుంచి కిందకు దూకే జలపాతాల వల్ల ఏర్పడ్డాయి.



- జలపాతాలు మెట్లలా ఒకదాని తర్వాత ఒకటి దూకుతుంటాయి. ఈ సరస్సుల్లో ఏర్పడ్డ సున్నపురాయి వల్ల ఇవి సహజమైన ఆనకట్టల్లా ఏర్పడి ఒకదానికొకటి అనుసంధానం కల్గి ఉంటాయి. పై నుంచి కింద వరకు నీరు పారుతూ అక్కడక్కడా ఆగిపోతూ ఆనకట్టల వల్ల సరస్సులుగా మారాయన్నమాట. వీటి మధ్య నుంచి నడుచుకుంటూ వెళ్లి చూడ్డానికి వంతెనలు కూడా నిర్మించారు.
- ఈ పదహారు సరస్సుల్లో పైన ఉండేవి పెద్దగా, ఎక్కువ లోతుగా దట్టమైన చెట్ల మధ్య ఉంటాయి. కిందివి తక్కువ లోతుతో చిన్నగా ఉంటాయి.
- సున్నపురాయి ఏడాదికి ఒక సెం.మీ. పెరుగుతుందిట. అలా సరస్సులు కూడా క్రమంగా పెద్దవి అవుతున్నాయి.
- నీలం, ఆకుపచ్చ రంగుల్లో ఉండే ఈ జలమంతా సూర్యరశ్మి, నీటిలో ఉండే మినరల్స్ ఆధారంగా ఆయా రంగులతో కనిపిస్తాయి.
- ఈ ప్రకృతి దృశ్యాన్ని 1949లో జాతీయ పార్కుగా గుర్తిస్తే 1979లో ప్రపంచవారసత్వ సంపదగా గుర్తింపు ఇచ్చారు.
- జంతువులు, ఔషధగుణాలున్న వేలాది వృక్ష జాతులు ఉన్నాయిట. ఈ సరస్సులను సందర్శించేవారి సంఖ్య ఏటా 12లక్షలకు పైనే

# Project Work in Botany

2019-2020

By,
Md. Haseena Begum
II B.Sc (Bio-Tech)
R.No:- 01
V.S.R. Govt Degree & P.G
college, Movva.

## ...రమే విడుదల చేయండి

...సాగునీరు అరకొరగా ప్రవహిస్తుండటంతో మోదుమూడిలో రైతులు ...లాలకు సాగునీరు అందకపోవటంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో ... ఓ వైపు పంటలు చేతికొచ్చే తరుణంలో సాగునీటి కోసం రైతులు ... ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి సాగునీటిని సత్వరమే ...రు.



ఎండిపోయిన పొట్లకాయలు

## క్షార జలాలుగా లంక భూములు

- రైతుల ఆందోళన

**అవనిగడ్డ రూరల్ :** పాత ఎడ్లంకకు చెందిన కూరగాయల రైతులు తమ భూములు క్షారజలాలుగా మారిపోవటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లంక భూముల ద్వారా సొర, బీర, పొట్ల, ఇతర పంటలను ఉత్పత్తి చేస్తున్నారు. ఈ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు గతంలో ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకం ప్రస్తుతం నిరుపయోగంగానే మారింది. గతంలో మాజ సర్పంచ్ పీతా వెంకటేశ్వరరావు ఇంటి సమీపంలో చెరువును తవ్వి నీటిని నిల్వ చేసేందుకు రైతులు ప్రయత్నాలు చేసినా అవి ఫలించలేదు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో పలు పంటలు ఎండిపోయి దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పంట పొలాలకు సాగునీటిని ఎత్తిపోతల పథకం ద్వారా విడుదల చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# జిల్లా వ్యాప్తంగా వర్షాలు



నందిగామ మండలం గొల్లమూడిలో వర్షపునీరు నిలిచిన పత్తి చేను



పెనుగంచిప్రోలు మండలంలో నీటమునిగిన పత్తి పైరు

- నీటమునిగిన వరిపొలాలు
- పెడనలో 150.6 మిల్లీమీటర్ల వర్షం
- పొంగి ప్రవహిస్తున్న వాగులు
- పులిచింతలకు భారీ వరద

మచిలీపట్నం :

జిల్లా వ్యాప్తంగా బుధవారం రాత్రి నుంచి గురువారం తెల్లవారుజాము వరకు అన్ని ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. అల్పపీడన ద్రోణి, ఉపరితల ఆవర్తన ద్రోణి ప్రభావంతో వర్షాలుపడటంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జిల్లా సగటు వర్షపాతం 43.0 మిల్లీమీటర్లుగా నమోదైంది. పెడనలో అత్యధికంగా 150.6 మిల్లీమీటర్లు, గూడూరులో 148.2, గుడ్లవల్లేరులో 106.0, తిరువూరులో అత్యల్పంగా 6.8 మిల్లీమీటర్లుగా నమోదైంది. నందిగామ మున్నేరు, వైరా, కట్టలేరు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. బుడమేరుతో పాటు డ్రెయిన్లు పొంగి ప్రవహిస్తుండటంతో చేపల చెరువులకు ఈ నీటిని పంపింగ్ చేసుకుంటున్నారు. డ్రెయిన్లు, వాగులుపొంగి ప్రవహిస్తుండగా మరింత వర్షం కురిస్తే పలు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయే అవకాశం ఉంది. భారీ వర్షాల నేపథ్యంలో పరిస్థితిని అదుపులో ఉంచేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌లో టోల్‌ఫ్రీ నంబరు 08672-252 572తో ఫోన్ ఏర్పాటు చేశారు. ప్రకాశం బ్యారేజీ నుంచి సముద్రంలోకి వరద నీటిని వదులుతున్న నేపథ్యంలో కృష్ణా నది పరివాహక ప్రాంతంలోని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బాబు.ఎ సూచించారు.

## ప్రకాశం బ్యారేజీకి వరద

తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తుండటంతో పులిచింతల ప్రాజెక్టుకు వరద నీరు వచ్చి చేరుతోందని నీటిపారుదల శాఖ అధికారులు చెబుతున్నారు. గురువారం రాత్రికి పులిచింతల నుంచి 1.50 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తారని, శుక్రవారం నాటికి 4 లక్షల క్యూసెక్కులు ప్రకాశం బ్యారేజీకి విడుదల చేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో తెలంగాణ ప్రాంతంలో మరింతగా భారీ వర్షాలు కురిస్తే వరద ప్రవాహం పెరిగే అవకాశం ఉంది. వరదనీరు ఎగువ నుంచి వస్తుండటంతో కాలువలకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేశారు. గురువారం కురిసిన వర్షం కారణంగా జిల్లాలోని మచిలీపట్నం, గూడూరు, పెడన, కృత్తివెన్ను తదితర మండలాల్లో వరినాట్లు పూర్తి చేసిన పొలాలు నీటమునిగాయి. ఈ నెల 25, 26 తేదీల్లో కోస్తా తీరం వెంబడి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ హెచ్చరించింది.

# జిల్లా వ్యాప్తంగా వర్షాలు



నందిగామ మండలం గోళ్లమూడిలో వర్షపునీరు నిలిచిన పత్తి చేను



పెనుగంచిప్రోలు మండలంలో నీటమునిగిన పత్తి పైరు

మచిలీపట్నం :

జిల్లా వ్యాప్తంగా బుధవారం రాత్రి నుంచి గురువారం తెల్లవారుజాము వరకు అన్ని ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. అల్పపీడన ద్రోణి, ఉపరితల ఆవర్తన ద్రోణి ప్రభావంతో వర్షాలుపడటంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జిల్లా సగటు వర్షపాతం 43.0 మిల్లీమీటర్లుగా నమోదైంది. పెడనలో అత్యధికంగా 150.6 మిల్లీమీటర్లు, గూడూరులో 148.2, గుడ్లవల్లేరులో 106.0, తిరువూరులో అత్యల్పంగా 6.8 మిల్లీమీటర్లుగా నమోదైంది. నందిగామ మున్నేరు, వైరా, కట్టలేరు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. బుడమేరుతో

- నీటమునిగిన వరిపొలాలు
- పెడనలో 150.6 మిల్లీమీటర్ల వర్షం
- పొంగి ప్రవహిస్తున్న వాగులు
- పులిచింతలకు భారీ వరద

పాటు డ్రెయిన్లు పొంగి ప్రవహిస్తుండటంతో చేపల చెరువులకు ఈ నీటిని పంపింగ్ చేసుకుంటున్నారు. డ్రెయిన్లు, వాగులుపొంగి ప్రవహిస్తుండగా మరింత వర్షం కురిస్తే పలు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయే అవకాశం ఉంది. భారీ వర్షాల నేపథ్యంలో పరిస్థితిని అదుపులో ఉంచేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌లో టోల్‌ఫ్రీ నంబరు 08672-252572తో ఫోన్ ఏర్పాటు చేశారు. ప్రకాశం బ్యారేజీ నుంచి సముద్రంలోకి వరద నీటిని వదులుతున్న నేపథ్యంలో కృష్ణా నది పరివాహక ప్రాంతంలోని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బాబు.ఎ సూచించారు.

## ప్రకాశం బ్యారేజీకి వరద

తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తుండటంతో పులిచింతల ప్రాజెక్టుకు వరద నీరు వచ్చి చేరుతోందని నీటిపారుదల శాఖ అధికారులు చెబుతున్నారు. గురువారం రాత్రికి పులిచింతల నుంచి 1.50 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తారని, శుక్రవారం నాటికి 4 లక్షల క్యూసెక్కులు ప్రకాశం బ్యారేజీకి విడుదల చేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో తెలంగాణ ప్రాంతంలో మరింతగా భారీ వర్షాలు కురిస్తే వరద ప్రవాహం పెరిగే అవకాశం ఉంది. వరదనీరు ఎగువ నుంచి వస్తుండటంతో కాలువలకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేశారు. గురువారం కురిసిన వర్షం కారణంగా జిల్లాలోని మచిలీపట్నం, గూడూరు, పెడన, కృత్తివెన్ను తదితర మండలాల్లో వరినాట్లు పూర్తి చేసిన పొలాలు నీటమునిగాయి. ఈ నెల 25, 26 తేదీల్లో కోస్తా తీరం వెంబడి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ హెచ్చరించింది.

Andhra Jyothi



జెకెసి.ఇంగ్లీష్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న కృష్ణా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ మైనేని వెంకట దుర్గాప్రసాద్

# ఆధునిక వసతులతో అత్యుత్తమ ఫలితాలు

## కృష్ణా విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ మైనేని వెంకట దుర్గాప్రసాద్

కూచిపూడి, సెప్టెంబరు 15 (ఆన్‌లైన్) : ప్రభుత్వ రంగ కళాశాలలు వసతుల లేమితో కునారిల్లుతున్నాయని, దానిని అధిగమించి మొవ్వ వివిఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ పిజి కళాశాల అధునాతన వసతులతో ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వించతగిన పరిణామమని కృష్ణావిశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ మైనేని వెంకట దుర్గాప్రసాద్ అన్నారు. సోమవారం వివిఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ. 30లక్షలతో నిర్మించిన జెకెసి ఇంగ్లీష్ బోధన, బోటనీ, బయోటెక్నాలజీ ల్యాబ్‌ల ప్రారంభోత్సవానికి మైనేని ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వనరులను సద్వినియోగపరచుకుని ఉత్తమ బోధన అందించేందుకు అధ్యాపకులు కృషి చేయాలన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధించి విద్యారంగాల్లో సైతం అగ్రగామిగా నిలుస్తూ అనేక రంగాలలో పురోభివృద్ధి సాధిస్తున్న వారిలో కృష్ణా జిల్లా వాసులు అధికంగా ఉండటం హర్షించతగిన పరిణామమన్నారు. పేద విద్యార్థులకు సైతం అత్యున్నత విద్యను అందించడానికి ఫీజులలో రాయితీ కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. తొలుత జెకెసి ఇంగ్లీష్ బోధన ల్యాబ్‌ను దుర్గాప్రసాద్, బయోటెక్నాలజీ ల్యాబ్‌ను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అధ్యాపకులు సాంబశివరావు, బోటనీ ల్యాబ్‌ను మండవ జానకిరామయ్య ప్రారంభించారు. ఈ సభలో కళాశాల వ్యవస్థాపకులు వేమూరి సుందరరామయ్య, అభివృద్ధి కమిటీ సభ్యులు కోనేరు ప్రభాకరరావు, మూల్పూరి వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ వి రవి, కోఆర్డినేటర్ జగన్‌మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

Andhra Bhoomi

## కృష్ణా విశ్వ విద్యాలయంలో

# గ్రామీణ విద్యార్థులకు ప్రాధాన్యం

### ◆ విసి దుర్గా ప్రసాద్ వెల్లడి ◆

కూచిపూడి, సెప్టెంబర్ 15: పేద, బడుగు వర్గాలకు, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉత్తమ విద్యతో పాటు ఉపాధి కలిగించే సాంకేతిక విద్యను అందించేందుకు కృష్ణా విశ్వ విద్యాలయం ప్రాధాన్యత ఇస్తుందని విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య మైనేని వెంకట దుర్గా ప్రసాద్ పేర్కొన్నారు. మండల కేంద్రం మొవ్వ వియస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాలలో రూ.30లక్షలతో ఆధునాతన పరిజ్ఞానంతో నిర్మించిన ఇంగ్లీష్ ల్యాబ్, బయో టెక్నాలజీ ల్యాబ్, బాటనీ ల్యాబ్, నాక్ హాల్‌లను సోమవారం ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. వల్లూరుపల్లి రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో విసి ప్రసంగిస్తూ ఆధునిక సాంకేతికతో దూసుకుపోతున్న ప్రపంచ పోటీని అందుకునేందుకు ప్రతి విద్యార్థి విద్యతో పాటు శాస్త్ర పరిజ్ఞానం, సాంకేతిక రంగంలో పూర్తి పట్టును సాధించాలన్నారు. సనాతన భారతదేశంలో ప్రపంచానికి విజ్ఞాన్ని బోధించేదన్నారు. కొంత కాలం స్తబ్దతగా ఉన్న ఈ దేశం చివరకు ఇతరులకు బోధించే స్థాయికి చేరుకున్నామన్నారు. జీవ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సమాజ స్వరూపాన్ని మార్చే స్థాయికి భారతీయులు ఎదిగారన్నారు. ప్రముఖ ఇంజనీరు సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు కృషి పట్టుదలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. రాష్ట్రంలో కనీస మౌలిక వసతులు లేక కునారిల్లుతున్న ప్రభుత్వ కళాశాలలకు మారుగా మారుమూల గ్రామీణ ప్రాంతమైన మొవ్వలో అన్ని మౌలిక వసతులు, ఉత్తమ విద్యా బోధనను అందిస్తున్న వివిఎస్ఆర్ కళాశాలను ప్రభుత్వ కళాశాలలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దాతల సహకారంతో కళాశాల పాలకవర్గం కల్పిస్తున్న విద్యావకాశాలను వినియోగించుకుని విద్యార్థులు పేరు ప్రతిష్ఠలు సాధించాలని విసి పిలుపునిచ్చారు. పాలకవర్గం కృషిని దుర్గా ప్రసాద్ ప్రశంసించారు. అనంతరం కళాశాల పాలక మండలి, అధ్యాపకులు ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ రవి విసి దుర్గా ప్రసాద్‌ను దుశ్శాలువాలు, జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాలలో మహిళా హాస్టల్ సౌకర్యం కల్పనకు రూ.25లక్షలు, బయో టెక్నాలజీ, టూరిజం, ఫుడ్ టెక్నాలజీ కెరియర్ ఓరియంటల్ కోర్సులు ప్రారంభానికి నిధులు మంజూరు చేయాలని విశ్వ విద్యాలయం విసిని ప్రిన్సిపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం బయో టెక్నాలజీ అధిపతి ఆచార్య కెఆర్ఎస్ సాంబ శివ రావు, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మండవ జానకి రామయ్య, పాలకవర్గ సభ్యులు వేమూరి సుందరరామయ్య, కోనేరు ప్రభాకరరావు, ముల్పూరి వెంకటేశ్వరరావు, సిహెచ్ జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న విసి దుర్గా ప్రసాద్. బయో టెక్నాలజీ ల్యాబ్‌ను పరిశీలిస్తున్న విసి

# భావ వ్యక్తీకరణకు భాష ఎంతో అవసరం

మొవ్వ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

భావవ్యక్తీకరణకు భాష ఎంతో అవసరమని ఆటువంటి భాషను ప్రతిఒక్కరూ నేర్చుకోవలసిన అవసరం ఉందని కృష్ణా విశ్వవిద్యాలయ ఉపకులపతి యెనేని కేశవ దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన మొవ్వలోని వేమూరి సుందరరామయ్య ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాలలో సోమవారం ప్రయోగశాలల ప్రారంభోత్సవం జరిగింది. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ప్రైవేటు కళాశాలలకు ధీటుగా మొవ్వలోని ప్రభుత్వ కళాశాలను నడుపుతున్న అభివృద్ధి కమిటీ పలువురికి ఆదర్శప్రాయమని కొనియాడారు. తొలుత కళాశాలలో రూ.25లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన జవహర్ నాలెడ్జి సెంటర్(జెకెసి) ఆంగ్లభాషా ప్రయోగశాలను విసి దుర్గాప్రసాద్, మూడులక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటుచేసిన బోటనీ, బయోటెక్నాలజీ ప్రయోగశాలను సాంబశివరావు, నాక్ కమిటీ హాల్‌ను మండవ జానకిరామయ్యలు ప్రారంభించారు.

# సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోండి

కూచిపూడి, న్యూస్‌లైన్ :

అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకుని సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ పెంచుకోవాలని కృష్ణా యూనివర్శిటీ వీసీ ఎంవీ దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. మొవ్వ డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ ల్యాబ్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వీసీ మాట్లాడుతూ, ఎన్ని డిగ్రీలు చేతిలో ఉన్నా కంప్యూటర్ పరిజ్ఞానం లేకపోతే నిరక్షరాస్యులుగానే పరిగణించాల్సిన పరిస్థితి నేడు ఉందన్నారు. సృష్టికి ప్రతిసృష్టి బయోటెక్నాలజీ ద్వారా సాధ్యమన్నారు. ఈ దిశగా ప్రయోగాలు జరుగుతున్నాయని చెప్పారు. నాగార్జున వర్శిటీ ప్రొఫెసర్ కేఆర్ఎస్ సాంబశివ రావు బయోటెక్నాలజీ ల్యాబ్‌ను ప్రారంభించారు. నెట్ రిసోర్స్ సెంటర్‌ను మండవ జానకిరామయ్య ప్రారంభించారు. బోటనీ ల్యాబ్‌ను వీసీ ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ రవి, కళాశాల కమిటీ సభ్యులు వేమూరి సుందరరామయ్య, మూల్పూరి వెంకటేశ్వరరావు, కొనేరు ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.



ఇంగ్లీష్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న వీసీ


Sakshi

### మెరుగైన అవకాశాలను

# సద్వినియోగం చేసుకోవాలి

## కృష్ణా యూనివర్శిటీ వి.సి


మొవ్వ, సెప్టెంబర్ 15 (ఆఎస్ఎన్): కళాశాల అందిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మచిలీపట్నం కృష్ణా యూనివర్శిటీ ఉపకులపతి మైనేని కేశవదుర్గాప్రసాద్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రం మొవ్వలోని స్థానిక వివిఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పిజి కళాశాల (బి గ్రేడ్)లో సోమవారం ఉదయం ప్రయోగ శాలల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ మొవ్వలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా సకల సదుపాయాలతో నిర్వహించబడుతుందని, వివిఎస్ఆర్ కళాశాలల అభివృద్ధి కమిటీని ఈ సందర్భంగా ప్రశంసించారు. ప్రభుత్వ కళాశాలలలోని కొన్ని కళాశాలలు మౌలిక సదుపాయాల కొరత వుందని, కానీ ఈ ప్రభుత్వ కళాశాల అందుకు భిన్నంగా సకల సదుపాయాలతో నిర్వహించబడుతున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అధునాతన సాంకేతిక పరిజ్ఞాన కోర్సులతో పాటు జీవసాంకేతిక శాస్త్ర, బయోటెక్నాలజీ కోర్సులు ప్రారంభించబడటం రేపటి భవిష్యత్తు తరాలకు ఎంతో ఆదర్శప్రాయమని తెలిపారు. గ్రామీణ ప్రాంత పరిధిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన కోర్సులను అభ్యసించడం ద్వారా యువతకు మేలైన ఉపాధి అవకాశాలే ఏర్పడగలవని ఈ కళాశాల అందిస్తున్న కోర్సులను ఈ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ వి.రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాగార్జున విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ శాఖ అధిపతి కె.ఆర్.ఎస్. సాంబశివరావు కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మండవ జానకీరామయ్య, కార్యదర్శి కె.ప్రభాకరరావు, ఉపాధ్యక్షులు మూల్పూరి వెంకటేశ్వరరావు కళాశాల ప్రధాన దాత వేమూరి సుందరరామయ్య, జె.కెసి కో ఆర్డినేటర్ సిహెచ్ జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు. తొలుతగా రూ.25 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయబడిన జవహర్ నాలెడ్జ్ సెంటర్‌ను, ఆంగ్ల భాషా ప్రయోగశాలను వి.పి.దుర్గాప్రసాద్, రూ.3 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన బయోటెక్నాలజీ ప్రయోగశాలను, బయో టెక్నాలజీ శాఖాధిపతి కె.ఆర్.సాంబ శివరావు, నాక్ కమిటీ హాలును లాంచనంగా ప్రారంభించారు.



# మొవ్వ కళాశాల పనితీరు భేష్

16/9/08

## వీసీ దుర్గాప్రసాద్ ప్రశంస



కంప్యూటర్‌ను పరిశీలిస్తున్న వి.సి. దుర్గాప్రసాద్

**కూచిపూడి, న్యూస్‌టుడే:** సౌకర్యాల లేమితో కునారిల్లుతున్న ప్రభుత్వ కళాశాలలు అనేకం ఉన్నాయని అందుకు భిన్నంగా మొవ్వ ప్రభుత్వ డిగ్రీ, పి.జి. కళాశాల ప్రగతి పథంలో ఉందని కృష్ణా విశ్వవిద్యాలయ ఉపకులపతి దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. మొవ్వ కళాశాలలో రూ. 28 లక్షలతో ఏర్పాటు చేసిన జవహర్ నాలెడ్జి-ఇంగ్లీషు లాంగ్వేజ్ ల్యాబ్, బోటనీ అండ్ బయోటెక్నాలజీ ల్యాబ్‌లను సోమవారం ప్రారంభించారు. ప్రిన్సిపల్ డాక్టర్ వల్లూరుపల్లి రవి అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి పాటుపడుతున్న అభివృద్ధి కమిటీని ప్రశంసించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కన్నా కృష్ణాజిల్లా విద్యలో అతివేగంగా ముందుకువెళుతోందని అందుకు నిదర్శనం గ్రామీణ ప్రాంతాల నుంచి అమెరికా వంటి దేశాల్లో స్థిరపడిన వారు ఎక్కువగా ఉండటమేనని అన్నారు. నాగార్జున వర్శిటీ బయోటెక్నాలజీ ప్రొఫెసర్ కె.ఆర్.ఎస్. సాంబశివరావు, జిల్లా పాల ఉత్పత్తిదారుల అధ్యక్షుడు మండవ జానకిరామయ్య, కళాశాల ముఖ్య దాత వేమూరి సుందరరామయ్య, కళాశాల అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు మూల్పూరి వెంకటేశ్వరరావు, కార్యదర్శి కోనేరు ప్రభాకరరావు, జె.కె.సి. ఇంగ్లీషు ల్యాబ్ కోఆర్డినేటర్ సి.హెచ్. జగన్మోహనరావు, పాల్గొన్నారు.

ఈనాడులో

ప్రకటనలు ఇవ్వాలన్నా...
చందాదారులుగా చేరాలన్నా...
సంచలనాత్మక సంఘటనలు
తెలియజేయాలన్నా...

మీకు ఏ ఖర్చు లేకుండా
మాట్లాడవచ్చు

ఈనాడు
టోల్‌ఫ్రీ

1800-425-8888


ఈనాడు

ఉదయం ఎనిమిది నుంచి
రాత్రి ఎనిమిది గంటల వరకు

# మొవ్వ కళాశాల పనితీరు భేష్

16/9/08

## వీసీ దుర్గాప్రసాద్ ప్రశంస



కంప్యూటర్‌ను పరిశీలిస్తున్న వి.సి. దుర్గాప్రసాద్

**కూచిపూడి, న్యూస్‌టుడే:** సౌకర్యాల లేమితో కునారిల్లుతున్న ప్రభుత్వ కళాశాలలు అనేకం ఉన్నాయని అందుకు భిన్నంగా మొవ్వ ప్రభుత్వ డిగ్రీ, పి.జి. కళాశాల ప్రగతి పథంలో ఉందని కృష్ణా విశ్వవిద్యాలయ ఉపకులపతి దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. మొవ్వ కళాశాలలో రూ. 28 లక్షలతో ఏర్పాటు చేసిన జవహర్ నాలెడ్జి-ఇంగ్లీషు లాంగ్వేజ్ ల్యాబ్, బోటనీ అండ్ బయోటెక్నాలజీ ల్యాబ్‌లను సోమవారం ప్రారంభించారు. ప్రిన్సిపల్ డాక్టర్ వల్లూరుపల్లి రవి అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి పాటుపడుతున్న అభివృద్ధి కమిటీని ప్రశంసించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కన్నా కృష్ణాజిల్లా విద్యలో అతివేగంగా ముందుకువెళుతోందని అందుకు నిదర్శనం గ్రామీణ ప్రాంతాల నుంచి అమెరికా వంటి దేశాల్లో స్థిరపడిన వారు ఎక్కువగా ఉండటమేనని అన్నారు. నాగార్జున వర్సిటీ బయోటెక్నాలజీ ప్రొఫెసర్ కె. ఆర్. ఎస్. సాంబశివరావు, జిల్లా పాల ఉత్పత్తిదారుల అధ్యక్షుడు మండవ జానకిరామయ్య, కళాశాల ముఖ్య దాత వేమూరి సుందరరామయ్య, కళాశాల అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు మూల్పూరి వెంకటేశ్వరరావు, కార్యదర్శి కోనేరు ప్రభాకరరావు, జె. కె. సి. ఇంగ్లీషు ల్యాబ్ కోఆర్డినేటర్ సి. హెచ్. జగన్మోహనరావు, పాల్గొన్నారు.


ఈనాడులో

ప్రకటనలు ఇవ్వాలన్నా...
చందాదారులుగా చేరాలన్నా...
సంచలనాత్మక సంఘటనలు
తెలియజేయాలన్నా...

మీకు ఏ ఖర్చూ లేకుండా
మాట్లాడవచ్చు

ఈనాడు
టోల్‌ఫ్రీ

1800-425-8888

ఈనాడు

ఉదయం ఎనిమిది నుంచి
రాత్రి ఎనిమిది గంటల వరకు

- బావులకు దగ్గరగా వందల్లో బాధితులు
- కనిగిరి, కొండపి ప్రాంతాల్లో అధికం
- రోగులకు ఉచిత వైద్యం లేదు... డయాలసిస్ లేదు
- తూతూ మంత్రంగా ప్రభుత్వ వ్యవహారం

?

బతకాలనే ఆశ
కు ఆయువు పోయండి
అంటూ ఆ అమ్మాయి దాతల
సాయం కోసం ఎదురు చూస్తోంది.

## తిరుపతమ్మకు ఆయువు పోయండి...

ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పీసీపల్లి మండలంలోని పెదవరిమడుగు గ్రామానికి చెందిన నూకతోటి తిరుపతమ్మ వయసు 19 సంవత్సరాలు. వీరిది నిరుపేద కుటుంబం. తల్లి ఆదిలక్ష్మి వ్యవసాయ కూలీ. కొన్నేళ్ల కిందటే ఇల్లు విడిచి వెళ్లిపోయిన తండ్రి ఆచూకీ నేటికీ లేదు. ఈనెల 19వ తేదీ తిరుపతమ్మకు కాళ్లు, చేతులు వాపు రావడంతో ఒంగోలులోని కిడ్నీ సెంటర్‌కు తీసుకెళ్లారు. అమ్మాయికి మూత్రపిండాలు రెండూ చెడిపోయినట్లు తెలపడంతో తల్లి తల్లడిల్లిపోయింది. తమకు సెంటు భూమి కూడా లేదని, కూలిపని చేసి ఇద్దరు కుమార్తెలను పోషించి పెద్ద చేశానని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. పెళ్లి చేసి అత్తవారి ఇంటికి పంపాల్సిన వయస్సులో కూతురు గురించి గుండె పగిలే వార్త వినాల్సి వచ్చిందని ఆమె కన్నీర మున్నీరయ్యింది. ఈవిషయాన్ని పీసీపల్లి సభలో శుక్రవారం వైఎస్ జగన్‌కు విన్నవించింది.



వ్యాధి గ్రస్తురాలు నూకతోటి తిరుపతమ్మ

ప్రకాశం జిల్లా పీసీపల్లి మండలంలోని కొత్తపల్లికి చెందిన వీరపనేని లింగయ్య కుటుంబంలో నలుగురికి కిడ్నీ వ్యాధి సోకింది. లింగయ్యకు, అతడి భార్య నాగరత్తమ్మకు, ఐదో కుమారుడు గోపాల్‌కు, లింగయ్య వదిన నారాయణమ్మకు కిడ్నీ వ్యాధి సోకింది. ఒకే కుటుంబంలో నలుగు

## ఆ ఇంట్లో పెళ్లి ఆగిపోయింది



కిడ్నీలు పోయిన...

...కునే
...ని కిడ్నీ
...న్నాడు.
...హాజ్
...శైల
...ర్లారి పని
...కుంటు
...5 మంది
...రాల క్రితం
...వద్దకు వెళ్లి
...చుకుంటే
...దాంతో
...వాల్సి వచ్చింది.
...స్ మామకు
...లేని పరిస్థితిలో
...ఆదాయం లేదు.
...షణ జరుపు
...ర్తు వలనే ఇంత
...మృతి చెందేవాడి

# హైడ్రోపోనిక్స్ నుంచి ఆర్గానోపోనిక్స్ వరకూ..

## కొబ్బరి పొట్టుతో టెర్రస్‌పై ఇంటి పంటల సాగు • విశ్రాంత హోమియో వైద్యుడి కృషి ఆదర్శప్రాయం



ఇంటి పంట

ఇంటి పట్టున కుండీల్లో, ప్లాస్టిక్ కంటెయినర్లలో కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల చెట్లను కొబ్బరి పొట్టు, వర్మీ కంపోస్టు మిశ్రమంతో పెంచుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు డాక్టర్ ఎస్.ఎం.కె. సూరి. సికింద్రాబాద్‌లోని హోమియో కళాశాల ప్రిన్సిపాల్‌గా ఉద్యోగ విరమణ చేసిన ఆయన న్యూ నాగోల్ ప్రాంతంలో స్వగృహం నిర్మించుకున్నారు. టెర్రస్ మీద వివిధ సైజుల ప్లాస్టిక్ కంటెయినర్లు, మందపాటి పాలిథిన్ బ్యాగ్స్‌లో చాలా శ్రద్ధగా మొక్కలు పెంచుతున్నారు. పాలకూర, తీగ బచ్చలి, చిక్కుడు, ఆనప, టమాటా, బంగాళదుంప మొక్కలతో పాటు, నిమ్మ, సీతాఫలం, ద్రాక్ష తదితర పండ్ల చెట్లను కూడా పెంచుతున్నారు.

రెండేళ్ల క్రితం బెంగళూరు వెళ్లి హైడ్రోపోనిక్స్ (మట్టి అవసరం లేకుండా మొక్కలు పెంచే) పద్ధతిలో శిక్షణ పొందారు. అప్పటి నుంచి కాల్షియం నైట్రేట్, మెగ్నీషియం సల్ఫేట్ వంటి రసాయనిక పొడులతో తయారుచేసిన ద్రావణాలతో తన ఇంటి మేడ మీద మొక్కలు పెంచుతున్నారు. అయితే, రసాయనిక పొడుల లభ్యత సమస్యగా మారింది.

ఈ దశలో 'సాక్షి'లో ప్రచురితమవుతున్న 'ఇంటి పంట' వ్యాసాలను చదివిన డాక్టర్ సూరి కొబ్బరి పొట్టు ఎక్కువ పాళ్లలో, తక్కువ పాళ్లలో వర్మీకంపోస్టు వాడి మొక్కలు పెంచడం ప్రారంభించారు. కొబ్బరి పొట్టు 3 పాళ్లు, వర్మీ కంపోస్టు 1 పాళ్లలో కలిపి మొక్కలు పెంచుతున్నారు. వర్మీవాష్, జీవామృతం వంటి సేంద్రియ పోషక ద్రావాలను, చీడపీడల



హైడ్రోపోనిక్స్ పద్ధతిలో టెర్రస్‌పై ప్లాస్టిక్ కంటెయినర్లలో సాగవుతున్న టమాటా మొక్కలు

అదుపునకు ఇంటిపట్టున తయారుచేసుకున్న సేంద్రియ ద్రావణాలను వినియోగిస్తున్నారు. దీన్ని 'ఆర్గానోపోనిక్స్' (సేంద్రియ ఎరువులు, సేంద్రియ ద్రావణాలు వాడి మొక్కలు పెంచడం)గా అభివర్ణించవచ్చు. క్యూబా తదితర దేశాల్లో ఆర్గానోపోనిక్స్ అత్యంత ప్రజాదరణ పొందింది. ఆకుకూరల సాగుకు అంగుళం లోతు కొబ్బరిపొట్టు, వర్మీ కంపోస్టు మిశ్రమం సరిపోతుందని ఆయన అనుభవపూర్వకంగా ఢంకా బజాయించి చెపుతున్నారు. కొబ్బరి పొట్టు, వర్మీకంపోస్టుతోనే కాకుండా.. కొబ్బరిపొట్టు ఎరువు (సీపామ్) మాత్రమే వాడి కూడా మొక్కలు పెంచుతున్నారు. సృజనాత్మకంగా ఆలోచించడం, తనకు తట్టిన సరికొత్త ఆలోచనలకు ఇతరుల అనుభవాలను జోడించి ప్రయోగాలు చేయడం ఆయన ప్రత్యేకత. టెర్రస్‌పైన కుండీలు, కంటెయినర్ల కింద మందపాటి ప్లాస్టిక్ షీట్ పరిస్తే నీరు త్వరగా వెళ్లిపోయేందుకు వీలవుతుందన్నారు. హాబీగానే కాకుండా.. ఇంటి పంటలను అత్యంత శ్రద్ధాసక్తులతో చేపట్టిన డాక్టర్ సూరి నిస్సందేహంగా 'అభ్యుదయ సిటీ ఫార్మర్'!

– 'సాక్షి' స్పెషల్ డెస్క్



బుల్లి మడే(అంగుళం లోతు)లో పాలకూర



కుండీ అవతారం ఎత్తిన నూనె డబ్బా!

### అనుదినం.. అధ్యయనమే!



'ఇంటి పంట' వ్యాసాలు మొదటి నుంచీ చదువుతూ కొత్త విషయాలు తెలుసుకుంటున్నా. శాస్త్రవేత్తలతో వర్క్‌షాప్‌లు ఏర్పాటుచేయడం వల్ల సేంద్రియ పద్ధతులపై అవగాహన పెరిగింది. కొబ్బరి పొట్టుతో వర్మీ కంపోస్టు కలిపి మొక్కలు పెంచుతున్నా. అంగుళం లోతులోనే పాలకూర చక్కగా పెరిగింది. మొక్కల తీరును బట్టి ప్రతి వారం కుండీకి గుప్పెడో, రెండు చెంచాలో కంపోస్టు వేస్తూనే ఉండాలి. కంపోస్టు ఒకసారి వేశాం.. చాలు.. అనుకోకూడదు. టెర్రస్ తోటను రోజూ పరిశీలిస్తూ అధ్యయనం చేస్తూ ఉండాల్సిందే. 'ఇంటి పంట' గూగుల్ గ్రూప్ ద్వారా ఇతరులు ఎలా చేస్తున్నారో తెలుసుకుంటున్నాను.

– డాక్టర్ ఎస్.ఎం.కె. సూరి (98490 32208), విశ్రాంత హోమియో కళాశాల ప్రిన్సిపాల్, సికింద్రాబాద్